




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :111 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం15 ఫిబ్రవరి 2026




## దామోదరం సంజీవయ్యకు జగన్ నివాళి

-దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ జగన్ కితాబు

-పేదల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంస

2



## బడ్జెట్ స్పీచ్‌లో అన్నీ అబద్ధాలే

గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టు ఉందని వ్యాఖ్య

వైసీపీ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని వెల్లడి

2

## క్యాన్సర్ రోగులకు కేంద్రం ఉపశమనం...

-జిల్లా ఆసుపత్రుల్లో కీమోథెరపీ సేవలు

దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

అందుబాటులోకి రానున్న కీమోథెరపీ సేవలు

రోగులకు ఉచితంగా అవసరమైన మందుల సరఫరా

ప్రయాణ భారం, ఆర్థిక ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కేంద్రాల ఏర్పాటు



2

## రూ. 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్...



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంతో బడ్జెట్ రూపొందించామన్న పయ్యావుల

రెవెన్యూ వ్యయం రూ.2,56,143 కోట్లు అమరావతి నిర్మాణానికి రూ. 6 వేల కోట్లు

విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ 28 వేల కోట్లు

రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు

2

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.3,32,205 కోట్లు కేటాయిస్తూ.. బడ్జెట్ కేవలం పద్దుల ప్రకటన కాకుండా రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి గల ఒక సంకల్పం అని మంత్రి తెలిపారు. అందులో రూ.2,56,143 కోట్లను రెవెన్యూ వ్యయాలకు, రూ.53,915 కోట్లను మూలధన వ్యయాలకు, రూ.22,002 కోట్ల రెవెన్యూ లోటు, రూ.75,868 కోట్ల ద్రవ్య లోటును బట్టి రూపొందించినట్లు పేర్కొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు కేటాయించగా.. విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయించారు. సర్దుబాటు నిధికి రూ.1,500 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవలకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్ పథకానికి రూ.4,000 కోట్లు కేటాయించారు.

## కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవు

మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ

ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ

రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య

ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ



2

## రూ.3.32 లక్షల కోట్లతో స్వర్ణాంధ్ర 2047కు పునాది

పంచాయతీరాజ్‌కు రూ.22,942 కోట్లు కేటాయించడాన్ని ప్రశంసించిన పవన్

హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో అటవీ శాఖకు రూ.714 కోట్లు కేటాయింపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. రూ.3,32,205 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ బడ్జెట్, రాష్ట్రాన్ని 360 డిగ్రీల కోణంలో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు బలమైన పునాది వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న ‘వికసిత్ భారత్ 2047‘లో ఏపీని కీలక భాగస్వామిని చేస్తుందని, ‘స్వర్ణాంధ్ర 2047‘ లక్ష్యాన్ని చేరుకునేలా నడిపిస్తుందని పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్ ఒక సమతుల్య గ్రోత్ మోడల్‌గా రూపుదిద్దుకుందని పవన్ కల్యాణ్ కొనియాడారు. గ్రామం నుంచి గ్లోబల్ స్థాయి వరకు విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, యువత, మహిళా సాధికారత, సాంకేతికత వంటి అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ఫలాలను సమాజంలోని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతతో అందించాలనే లక్ష్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఏకంగా రూ.22,942 కోట్లు కేటాయించడం శుభపరిణామమని పవన్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే కీలకమనే విషయాన్ని




ఎన్డీయే ప్రభుత్వం మరోసారి చాటిచెప్పిందని తెలిపారు. ఈ కేటాయింపులతో గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారుల నిర్మాణం, ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరా, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు స్థానిక పాలనను బలోపేతం చేసి గ్రామాల ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయని వివరించారు. అదేవిధంగా పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖకు రూ.714 కోట్లు కేటాయించడం ద్వారా ‘హరిత ఆంధ్రప్రదేశ్‘ లక్ష్య సాధన పట్ల ప్రభుత్వ నిబద్ధత స్పష్టమవుతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. 2030 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతం గ్రీన్ కవర్ సాధించే దిశగా ఈ నిధులు ఉపయోగపడతాయని, అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు మరింత చేయూత లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమగ్ర బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పరమశివుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన పవిత్ర దినమని సీఎం చంద్రబాబు వెల్లడి

జాగరణలు, శివార్చనలతో పండుగ జరుపుకోవాలని పిలుపు

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. (ఫిబ్రవరి 15) జరుపుకోనున్న ఈ పవిత్రమైన రోజున, శివుని అనుగ్రహం అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. “ప్రసిద్ధ శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం కొలువై ఉన్న పవిత్ర భూమి మన రాష్ట్రం. శివపురాణం ప్రకారం, భక్త సులభుడైన శివుడు ఈ రోజే లింగాకారంలో ఆవిర్భవించారు. ఈ పర్వదినాన శివారాధనతో మహాశివుని అనుగ్రహం కలిగి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను“ అని తన సందేశంలో పేర్కొన్నారు. ప్రజలందరూ శివార్చన, జాగరణలతో మహా శివరాత్రిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పరమశివుని కృపాకటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.



## అసెంబ్లీలో ఆధ్యాత్మిక శోభ

-ఒకే రకమైన చీరల్లో కూటమి మహిళా ప్రజాప్రతినిధులు

-స్పీకర్ అయ్యన్న, మంత్రి పయ్యావుల, బాలకృష్ణలతోనూ భేటీ



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది

# రూ. 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్...

ప్రతి జిల్లాకు ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు, పాఠశాల విద్యాశాఖకు రూ.32,308 కోట్లు, పంచాయతీరాజ్‌కు రూ.22,942 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,660 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.6,105 కోట్లు, హోంశాఖకు రూ.9,165 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.14,539 కోట్లు కేటాయించారు. జలవనరుల శాఖకు రూ.18,224 కోట్లు, హాస్టళ్లు, గురుకులాలకు రూ.300 కోట్లు, విద్యార్థుల ఉపకార వేతనాలకు రూ.3,836 కోట్లు, మధ్యాహ్న భోజన పథకానికి రూ.2,161 కోట్లు, ఎన్టీఆర్ భరోసాకు రూ.27,719 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వ అప్పులపై వడ్డీరేట్లను తగ్గించడం, సరిగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం వంటి చర్యలతో ప్రభుత్వం సంవత్సరానికి లక్ష్యానికి చేరే విధంగా రూ.1,658 కోట్ల ఆదా సాధించిందని చెప్పారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు రూ.3,797 కోట్లు విడుదల చేసి, పెండింగ్ లో ఉన్న బకాయిలను క్లియర్ చేసినట్లు కూడా వివరించారు. ఇంకా కేంద్రప్రాయోజిత పథకాలకు రూ.18,701 కోట్లు విడుదల చేసి వాటి అమలును పెంచారు. ప్రభుత్వ విధానాలను సరళీకరించడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పౌర సేవల మెరుగుదల కోసం పలు సంస్కరణలు ప్రవేశపెట్టారు. రాష్ట్రానికి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించి, సంపదను సృష్టించేందుకు స్వర్ణా వెల్త్ ఫండ్‌ను రూ.100 కోట్ల సీడ్ కార్పస్‌గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పునర్వ్యవస్థీకరణలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి విధానం, మీవీజు అభివృద్ధి, స్వచ్ఛ ఇంధన విధానం, ఆవిష్కరణ–స్టార్టప్ విధానం, పర్యాటక విధానాల ఆధునీకరణ వంటి 26 విధానాలను ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 బడ్జెట్‌లో అమరావతి నిర్మాణం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 97 పనులకు రూ.57,868 కోట్లు అనుమతులు ఇచ్చి రాజధాని పనులను వేగంగా ముందుకు తీసుకువస్తున్నారని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ 2.0, యూఐడీఎఫ్, ఏఐఐబీ ద్వారా 506 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, ఇవన్నీ 2027 డిసెంబర్‌లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ప్రధాన నగరాల్లో మెట్రో రైలు, ప్రధానమంత్రి ఆవాస్, ఎన్టీఆర్ నగర్స్ కింద 25 లక్షల గృహాలను ఇవ్వడం ద్వారా పేదలకు స్వంత ఇల్లు కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు.

## కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప

# కేటాయింపులు లేవు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం (వీ=జు+రా) నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు. రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు

## బలహీనతలు తగ్గించుకుని..

# బలాలపై దృష్టి సారించాలి

**కృత్రిమ మేధ వినియోగంలో సవాళ్లు ఉన్నాయి-యువతలో పరిశోధనా సామర్థ్యం పెరగాలి**

**ఎస్ఆర్ఎం స్నాతకోత్సవంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్- డీ ఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం**

**స్నాతక ఉత్సవం లో ప్రసంగిస్తున్న కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ -ఎస్వీ కామత్ కు గౌరవ డాక్టరేటను ప్రధానం చేస్తున్న టిఆర్ పారివేందర్**

**కేంద్రమంత్రి అర్జున్ రామ్ ను సత్కరించి జ్ఞాపిక అందజేసిన ఎస్ఆర్ఎం యాజమాన్యం -పీహెచ్డీ విద్యార్థికి డిగ్రీ అందజేసిన కేంద్రమంత్రి**










విజేత–మంగళగిరి

బలహీనతలను తగ్గించుకుని యువత బలాలపై దృష్టి సారిస్తే అన్నింటా విజయం సొంతమవుతుందని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి ఆర్జున్ రామ్ మేఘ్వాల్ పేర్కొన్నారు. నూతన సాంకేతికతలను ఆవిష్కరించే పరిశోధనల వైపు పరుగులు తీయాలని మంత్రి సూచించారు. శనివారం సాయంత్రం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిను మేధ వినయోగంలో సవాళు ఉన్నప్పటికీ ఆ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసి సమాజానికి ఉపయుక్తంగా మలుచుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రస్తుతం మనం నాలుగో తరం పారిశ్రామిక విధానంలో ఉన్నామనీ, ప్రధాని మోదీ ఆశించిన ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ వ్యవస్థలోనూ కృత్రిమ మేధ వాడకంపై పరిశీలన జరుగుతుందని మంత్రి అర్జున్ రామ్ పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డీఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ మాట్లాడుతూ, భారత్లో శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం వెనుక సాంకేతికత వినియోగం ఎంతో ఉందన్నారు. దేశ రక్షణలో భాగంగా డీఆర్డివో నూతన పరిశోధనలకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఫ్యాకల్టీతో జరిగిన సమావేశం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. యూనివర్సిటీ ప్రధానం చేసిన గౌరవ డాక్టరేట్ ను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు యూనివర్సిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీఆర్ పారి వేందర్ మాట్లాడుతూ, కేవలం ఎనిమిదేళ్ల కాలంలోనే యూనివర్సిటీ మల్టీ డిసిప్లేన్ యూనివర్సెటీ గా గుర్తింపు తెచ్చుకోవడం హర్షణీయమన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామన్నారు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ మాట్లాడుతూ, భారత రక్షణ రంగంలో కీలకమైన వ్యక్తిగా గుర్తింపు పొంది ఎన్నో సేవలందించిన డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ కామత్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. త్వరలో యూనివర్సిటీలో డిఫెన్స్ ఇంజనీరింగ్ను ప్రారంభిస్తున్నానన్నారు ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ యూనివర్సిటీ సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ఏడుగురు రీసెర్చ్ స్కాలర్లకు పిహెచ్డ్ డిగ్రీలు ప్రధానం చేశారు. ఆనంతరం డాక్టర్ కామత్ కు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్, కేంద్ర మంత్రి ఆర్జున్ రామ్ కలిసి గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేశారు. అనంతరం డాక్టర్ కామత్ ను సత్కా రించి జ్ఞాపికను అందజేశారు. కేంద్రమంత్రి అర్జున్ రామ్ ను కూడా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం ట్రస్టీ మెంబర్ మణిమంగై, రీసెర్చ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ షీలా సింగ్, డాక్టర్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.







# బడ్జెట్ స్పీచ్‌లో అన్నీ అబద్ధాలే

ఏపీ శాసనసభలో ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై వైసీపీ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారని విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు. ఈ బడ్జెట్ లో కొత్తదనం ఏమీ లేదని... గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టే ఉందని చెప్పారు. రాష్ట్ర అప్పు ఎంత ఉందో చెప్పలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని బుగ్గన చెప్పారు. లక్ష 35 వేల మంది యువతకు ఉపాధి కల్పించామని తెలిపారు. మొత్తం 10,032 విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 3,700 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. 10,775 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు

## దామోదరం సంజీవయ్యకు జగన్ నివాళి

దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయనకు వైసీపీ అధినేత జగన్ నివాళులు అర్పించారు. ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... అణగారిన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలిచిన నాయకుడు, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారు అని కొనియాడారు. పేదల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కితాబునిచ్చారు. ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.

# క్యాన్సర్ రోగులకు కేంద్రం ఉపశమనం...

క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

# ఉండవల్లిలో 'ఇల్లే వేదిక'.. నేతలతో కలిసి భోజనం చేసిన నారా లోకేశ్...

**ఉండవల్లిలో ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం**

**గుంటూరు, విజయవాడ నేతలతో ఆత్మీయ కలయిక కార్యక్రమం**

**సమస్యల పరిష్కారంపై నేతలకు నివేదిక అందజేత**

**హాజరైన మహిళలకు మంగళగిరి చేనేత చీరల బహూకరణ**



రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ప్రజాప్రతినిధులతో నిర్వహిస్తున్న 'ఆత్మీయ కలయిక – ఇల్లే వేదిక' కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని తన నివాసంలో గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నేతలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ... అందరూ కలిసి ఒకేచోట భోజనం చేస్తూ, మాట్లాడుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యలపై ఒక నివేదికను వారికి అందించినట్లు వివరించారు. వారు ఇచ్చిన విజ్ఞప్తులలో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో ఆ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నట్లు చెప్పారు. ఈ ఆత్మీయ సమావేశానికి వచ్చిన మహిళలకు మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసినట్లు లోకేశ్ తెలిపారు. గత కొన్ని రోజులుగా మంత్రి లోకేశ్ కూటమిలోని ప్రజాప్రతినిధులతో ఇలాంటి సుహృద్భావ సమావేశాలు నిర్వహిస్తుండటం ద్వారా పార్టీ శ్రేణులతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆధ్యాత్మిక కేంద్రంగా వీరంపాలెం

## శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి







విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మండలంలోని వీరంపాలెం రాష్ట్రంలోనే ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లాలని గ్రామానికి చెందిన శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదిన ఏర్పాటల్లో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మహాశివరాత్రి పర్వదినంలో శివుని ఆత్మీయంగా చెప్పబడే స్ఫటికలింగం దర్శనం చాలా అదృష్టమని ఆయన అన్నారు. ఈ పీఠం ప్రాంగణంలో లక్ష శివలింగాల మధ్య కొలువైన స్ఫటిక లింగేశ్వరుడి మహా దర్శనానికి భక్తులు తండోప తండాలుగా వస్తారని, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేసి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని నేను చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులందరూ సాధ్యమైనంత వరకు ఎక్కువసేపు భగవత్ సన్నిధానంలో గడపడానికి ఇష్టపడతారని దానికోసం భుక్తిని అవదించే విధంగా అనేక విశేష కార్యక్రమాల సమాహారాన్ని ఏర్పాటు చేశా మన్నారు. విచ్చేసిన భక్తులకు సాధ్యమైనంత త్వరగా ప్రాంగణంలో నిర్వహించే మహాకుంభాభిషేక మహోత్సవం తిలకించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, భూప్రస్తార జ్యోతిర్లింగార్చన సహిత లక్షద్వీపోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పలువురు ప్రముఖుల ఆధ్యాత్మిక ప్రవచనాలు నిత్య రూపకాలు, భగవన్నామ సంకీర్తనలు నిరంతరాయంగా సాగుతాయి అన్నారు. ఎవరికి ఇష్టమైన రీతిలో వారు పర్వదినాన్ని భగవంతుడికి దగ్గరగా ప్రాంగణంలో గడిపి విధంగా ఏర్పాట్లు చేశామని, విచ్చేసిన భక్తులందరికీ ఉచిత అన్నప్రసాద్ వితరణ ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, సెలబ్రిటీలు హాజరవుతారు అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారని చెప్పారు. కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగడానికి అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని చెప్పారు.



# మాజీ మంత్రి జోగీ రమేష్ ను పరామర్శించిన మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి రెడ్డి

విజేత మంత్రాలయం:
విజయవాడ ఇబ్రహీంపట్నం లోని మాజీ మంత్రి జోగీ రమేష్ ను, ఆయన కుటుంబ సభ్యులను అదే విధంగా అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన ఘటనలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని త్వరలోనే మంచి రోజులు వస్తాయని ధైర్యం చెప్పారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ జూనియర్ కాలేజీలను సీజ్ చేయాలి

### నారాయణ విద్య సంస్థల్లో పనిచేసే టీచర్లకు ముందస్తు అడ్మిషన్ల టార్గెట్లు ఇవ్వడం సిగ్గుచేటు

### ఆర్ ఏ వీ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజా



విజేత ఎమ్మిగనూరు:
రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూల్ లోనే టౌన్ మోడల్ కాలేజీలో ఉన్న ఆర్ఐఓ ఆఫీసులో ఆర్ఐఓ లాలాప్పకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ఏవిఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ముగియకముందే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులే టార్గెట్గా నారాయణ జూనియర్ కాలేజీ యాజమాన్యం ముందస్తు అడ్మిషన్లు చేసి పది నుంచి 20 ,000 వరకు వసూలు చేయడం సిగ్గుచేటని ముఖ్యంగా నారాయణ విద్యాసంస్థల్లో పనిచేసే టీచర్లే టార్గెట్గా వారికి కమిషన్లు ఆశ చూపి లేదా ముందస్తు అడ్మిషన్ల టార్గెట్ పూర్తి చేయకపోతే ఉద్యోగం తొలగిస్తామని భయ బ్రాంతులకు గురి చెయ్యటం అన్యాయమని అన్నారు విద్యార్థి తల్లిదండ్రులకు ముందుగా అడ్మిషన్ చేస్తే ఫీజులో రాయితీ ఇస్తామని చెప్పి తర్వాత ఇవ్వక పోగా కట్టిన డబ్బులు సైతం వాపాసు ఇవ్వకుండా దోపిడీకి గురి చేస్తున్నారని వారు అన్నారు ముఖ్యంగా ఐఐటి జేఈఈ సూపర్ చైనా పేరుతో వివిధ కోర్సులను ఆశ చూపు విద్యార్థుల నుండి డబ్బులు దండుకొని తర్వాత రాయితీ ఇవ్వకుండా డబ్బులు వాపాసు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ విద్య సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రాలయంలో ఘనంగా శ్రీ దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి వేడుకలు

### కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు. అనిల్ అంజి రైతు సంఘం నాయకులు ఎస్ వీరేశ్



విజేత మంత్రాలయం:
శ్రీ దామోదరం సంజీవ గారి 105వ జయంతి కెవిపిఎస్ సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి జయరాజు కెవిపిఎస్ అధ్యక్షులు అనీలు మాట్లాడుతూ వారు దళితులు పట్ల చేసినటువంటి సేవ చాలా మంచిఅని మనసున్న నాయకుడు దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా అలాగే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా కేంద్ర మంత్రివర్యులు గా పనిచేసి బడుగు బలహీన వర్గాలకు అండదండగా నిలిచిన వ్యక్తి దామోదరం సంజీవయ్య ఆయన ఎన్నో పనులు అభివృద్ధి పనులు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చేయడం జరిగింది ఇలాంటి నాయకున్ని జ్ఞాపకం చేసుకోవడం ఆయన ఆశయాలను ఆచరణ చేసుకొని రానున్న కాలంలో దామోదరం సంజీవయ్య ఆశయాల సాధన కోసం పోరాడుతామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతు సంఘం నాయకులు ఎస్ వీరేశ్ కెవిపిఎస్ మండల నాయకులు అనీలు అంజి దళిత నాయకులు ఈరన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మంత్రాలయం ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి

### మంత్రాలయం అభివృద్ధే మా లక్ష్యం - ప్రజాసేవే మా ధ్యేయం మన టీడీపీ ఇంచార్జి ఎన్ రాఘవేందర్ రెడ్డి



విజేత మంత్రాలయం: ఈరోజు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మన మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి .నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై ముఖ్యమంత్రి కి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత అని చెప్పడం జరిగింది

# పేద విద్యార్థులకు వరంగా రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేసిన రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నకు కృతజ్ఞత ర్యాలీ మరియు పాలాభిషేకం





విజేత ఎమ్మిగనూరు:
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నీ ఫంక్షన్ హాల్ నుండి పద్మశ్రీ మాచాని సోమప్ప సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించబడింది. రూ. 1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి పేద విద్యార్థులకు వరంగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా రాష్ట్ర ఐటీ & విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్న విద్యార్థులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ అధ్యక్షులు, గ్రామ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహా శివరాత్రి సందర్బంగా కొచ్చర్లకోట నరసింహం గురూజీని కలసిన గడ్డమణుగూ రవికుమార్





విజేత జీలుగుమిల్లి ముచ్చర్ల కోట నరసింహ గురూజీ ఆధ్వర్యంలో ఎంతోమంది భక్తులు ప్రముఖులు రాష్ట్రంలో గురూజీ భక్తులు రేపు శివరాత్రి సందర్భంగా రేపు సాయంత్రం ఏడు గంటలకి యాగశాల ప్రవేశం మహా సుదర్శన హోమం రంగ రంగ వైభవంగా జరుగుతుంది అని నరసింహ గురూజీ తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచికుడా భక్తులువస్తారు అని తెలియ పరచడం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రముఖ రాజకీయ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని శివరాత్రి సందర్భంగా అందరూ దర్శించుకుని శివుని యొక్క అనుగ్రహం పొందాలని నరసింహం గురూజీ భక్తులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జి రవికుమార్ త్రాత యుగంలో జరిగే హోమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఈ కార్యక్రమాలు అందరూ పాల్గొని ఆ శివుని అనుగ్రహం పొందాలని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరడమైనది.

# మై టిడిపి యాప్ వినియోగంపై మండల, గ్రామ, వార్డు కమిటీలతో సమీక్ష సమావేశం

విజేత ఎమ్మిగనూరు:
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ బలోపేతం మరియు డిజిటల్ కార్యకలాపాల సమర్థవంతమైన అమలుకోసం మై టిడిపి యాప్ వినియోగం మరియు అమలు విధానంపై మండల, గ్రామ, వార్డు స్థాయి కమిటీలతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో యాప్ యొక్క ప్రాముఖ్యత, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా నమోదు కావడం, రోజువారీ కార్యకలాపాల నమోదు, సభ్యత్వ వివరాల అప్డేట్, కార్యక్రమాల ఫోటోలు అప్లోడ్ చేయడం వంటి అంశాలపై వివరణాత్మకంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రచారం, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో నేరుగా అనుసంధానం కోసం మై టిడిపి యాప్ను సమర్థవంతంగా వినియోగించాలని నాయకులు సూచించారు. ప్రతి మండలం, గ్రామం, వార్డు స్థాయిలో యాప్ అమలు పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పార్టీ బలోపేతానికి డిజిటల్ వేదికల వినియోగం ఎంతో కీలకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు...











# మా పని మాదె
# మమ్మల్ని ఆపేదెవరు రా?

విజేత పెందుర్తి:: మాపని మాదె మమ్మల్ని ఆపేదెవరు రా అంటున్నారు ఈ రేకుల షెడ్డు నిర్మాణదారులు, నిర్మాణం పూర్తయి వాడుకలోకి తెచ్చేవరకూ సంబందిత సచివాలయం ప్లానింగ్ సిబ్బంది చోద్యం చూస్తున్నారు తప్ప ఆ అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు శూన్యం,లోపం టౌన్ ప్లానింగ్ సిబ్బంది దా లేకా మమ్మల్ని ఆపేదెవడురా అన్న నిర్మాణదారుడి దీమా నా,జోన్ 8 పరిది లొ ఇన్ని అనుమతులు లేని నిర్మాణాలు జరిగినా, ఇటువంటి నిర్మాణాలు పై పలు పిర్యాదులు వచ్చినా ఎటువంటి చర్యలు లేకపోవడానికి కారణం ఆమ్యామ్యాల మహత్యమేనని, నిర్మాణం ప్రారంభదశలో నె అడ్డు కోవాల్సిన టౌన్ ప్లానింగ్ సచివాలయం సిబ్బంది అడ్డుకోవాల్సింది పోయి నిర్మాణదారులు కు కొమ్ము కాస్తూ జివిఎంసి ఆదాయానికి బొక్క పెడుతున్నారు, ఇదె జౌన్ 8 పరిధిలో కొత్తపాలెం శివారు ప్రాంతం ధనుష్ కన్వెన్షన్ ఎదురుగా గల రెకుల షెడ్డు నిర్మాణంను అనుమతులు లేవంటూ కూలదోసారు,మరి ఆ ప్రక్క సచివాలయం పరిధిలో నిర్మించిన అనుమతులు లేని పై పొటోలో కనిపిస్తున్న నిర్మాణాలను ఎందుకు అడ్డుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు,క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిన జోనల్ స్థాయి అధికారులు కార్యాలయాలకు ఎసి గదులకు పరిమితం అవుతున్నారు తప్ప ఇటువంటి అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవటం లేదు,ఎన్ని పిర్యాదులు వచ్చినా,ఎన్ని పత్రికలలొ కదనాలు వచ్చినా సరె పిర్యాదులు"చేసుకో చేసుకో" పత్రికలలొ కదనాలు "రాసుకో రాసుకో" అన్న చందాన వ్యవహరిస్తున్నారు,జీతం సర్కారు నుండి తీసుకుని అక్రమార్కులు కు వత్తాసు పలుకుతున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు,గత సోమవారం పిజిఆర్ఎస్ లొ పిర్యాదు చేసిన గవర జగ్గయ్య పాలెం లొ గల అనుమతులు లేని నిర్మాణాలపై ఈ రోజుకి చర్యలు శూన్యం,అంటె అధికారులు ఎంత చిత్తశుద్ధితో బాధ్యతలు వెలగబెడుతున్నారో అర్దమవుతుంది,ఇటువంటి నిర్మాణాలు పై సంబందిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేదంటె జివిఎంసి ఖజానా కు రావాల్సిన ఆదాయం కోల్పోవాల్సి వస్తుదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# అంగన్వాడి సెంటర్లకు తాళాలు..!

## -రెండో శనివారం పేరుతో సేవలు నిలిపివేత
## -ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు

విజేత,ప్యాపిలి:
స్థానిక పట్టణంలో పలు అంగన్వాడి కేంద్రాలు రెండో శనివారం నాడు తాళాలు వేసి ఉండటం చర్చనీయాంశమైంది. చిన్నారులకు అందాల్సిన పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు నిలిచిపోవడంతో తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అంగన్వాడి కేంద్రాలకు అధికారికంగా రెండో శనివారం సెలవు ఉండదని తెలిసినప్పటికీ, పట్టణంలోని అంగన్వాడి సెంటర్లు మూతపడటం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా సెలవులు తీసుకోవడం సమంజసమాని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.చిన్నారుల పోషకాహార పంపిణీ, గర్భిణీలుబాలింతలకు అందాల్సిన సేవలు నిలిచిపోవడంతో పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రతి రోజూ అందాల్సిన ఆహారం అందకపోతే పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల ఆరోపణల ప్రకారం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడమే ఇందుకు కారణమని, సూపర్వైజర్ల తనిఖీలు సక్రమంగా లేకపోవడంతో కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు నియమిత సమయాల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారుల హక్కులను పరిరక్షించే దిశగా కఠిన చర్యలు అవసరమని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మిగనూరు లొ శ్రీ దామోదరం సంజీవయ్య 105వ జయంతి ఘన నివాళులు

విజేత ఎమ్మిగనూరు:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, స్వర్గీయ దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లాడుతూ
దామోదరం సంజీవయ్య నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన మహానాయకులని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజుల్లో ఆయన తన స్వగ్రామం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరే సందర్భంలో తల్లి కి ఖర్చుల కోసం 100 రూపాయలు ఇవ్వగా, "నాయనాడ నావంటి వృద్ధ తల్లులు ఎంతో మంది ఉన్నారు, వాళ్ల పరిస్థితి ఏమిటి?" అని ఆమె అడిగిన ప్రశ్న నుంచే వృద్ధాప్య పింఛన్ వ్యవస్థ రూపుదిద్దుకుందని గుర్తు చేశారు.పేద ప్రజల కోసం సుమారు ఆరు లక్షల ఎకరాల బంజర భూమిని పంపిణీ చేసిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య గారన్నారు. ఆయన పాలనలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల వరదరాజుల, వంశధార పులచింతల సంజీవయ్య ప్రాజెక్టు (గాజులదిన్నె ప్రాజెక్టులు) నిర్మాత, అవినీతి నిర్మూలనకు కట్టుబడి అవినీతి నిరోధక శాఖ ను ఏర్పాటు చేసిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. అలాగే లలిత కళల అభివృద్ధి కోసం లలిత కళాకాడమీ ఏర్పాటు చేసి, తెలుగు భాష పరిరక్షణకు కృషి చేసిన మహనీయుడన్నారు.కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా మంజూరు చేయడంతో ఆయనను అప్పట్లో ప్రజలు ప్రేమగా బోనస్ సంజీవయ్య" అని పిలిచేవారని గుర్తు చేశారు. కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే సంక్షేమంఅభివృద్ధి అనే రెండు గుర్రాలను సమానంగా పరుగెత్తించిన అరుదైన నాయకుడు దామోదరం సంజీవయ్య గారన్నారు
కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో జన్మించి, ప్రాథమిక విద్య పాలకుర్తిలో, హైస్కూల్ విద్య మొత్తం కర్నూలులో పూర్తి చేసిన కర్నూలు ముద్దుబిడ్డ దామోదరం సంజీవయ్య గారి పేరును కర్నూలు జిల్లాకు నామకరణం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్, న్యాయవాది ఉరుకుందు, రైతు సంఘం అధ్యక్షులు రాజు,



జయన్న,విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి సోమశేఖర్, జెట్టప్ప, సత్య, మనోహర్, వెంకటపతి, కాశీం, గొల్ల హరి, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు

# చెంబకూరులో ఘనంగా సింగిల్ విండో అధ్యక్షుడు గజ్జెల సీతప్ప జన్మదిన వేడుకలు

## -ముఖ్య అధితిగా పాల్గొన్న మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్

రామసముద్రం,ఫిబ్రవరి14,విజేత
రామసముద్రం మండల నూతన సింగిల్ విండో అధ్యక్షులు, మదనపల్లి మాజీ శాసనసభ్యులు దొమ్మలపాటి రమేష్ ప్రియ శిష్యుడైన బలిజపల్లి గ్రామానికి చెందిన గజ్జెల సీతప్ప జన్మదిన వేడుకలను శనివారం చెంబకూరు గ్రామపంచాయతీ కేంద్రంలో కూటమి నాయకులు, అభిమానుల మధ్య బాణ సంచాలు కాలుస్తూ,భారీ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు విజయకుమార్ గౌడ్ కోవా కృష్ణ మూర్తి,రాం మూర్తి, అన్సర్ బాషా, కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు



# దుమ్ము తో పంటకు నష్టం వస్తుంది అని టిప్పర్ లారీలను అపి నిరసన తెలిపిన రైతులు

విజేత జీలుగుమిల్లి
రైతు సంఘం జీలుగుమిల్లి మండల నాయకులు సుంకవెల్లి శేషగిరిరావు, సుంకవల్లి సాయి దాసరి రామారావు ఆధ్వర్యంలో జీలుగుమిల్లి నుండి పోలవరం వరకు నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవే ప్రక్కల ఉన్న పంట చేలలో దుమ్ము దూళి వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని పంటలు నష్టపోతున్నారని హైవే పై ప్రతిరోజు వాటరింగ్ చేస్తే దుమ్ముదుడి లేకుండా ఉండి పంటలకు ఉపశమనం కలుగుతుందని అదేవిధంగా ఈ హైవేపై ప్రయాణించాలంటే ఈ దుమ్మును దూలుతో ప్రయాణికులకు మోటార్ సైకిల్ వాహనదారులకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇదేవిధంగా ఉంటే ప్రయాణికుల కళ్ళు కు ఇబ్బందులు తప్పవని ప్రతిరోజు వాటరింగ్ చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు



# బ్లడ్ మాన్ శ్రీనివాసరావుకు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డు.

విజేత,విజయవాడ:
సామాజిక సేవలో విశిష్ట పాత్ర పోషిస్తూ ఎన్నోసార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడిన సామాజిక సేవకులు గోపరాజు శ్రీనివాసరావు సేవలను గుర్తించి మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మమైన స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డును ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ప్రముఖ సినిమా హీరోయిన్ ఉప్పలపాటి సంధ్య, సినిమా హీరో చంటి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, నిర్మతలు డాక్టర్ ముసా ఆలీ ఖాన్,డాక్టర్ జలీల్, స్వచ్ఛంద సేవకులు బుల్లిబాబు డాక్టర్ బి.దాసు చేతుల మీదుగా అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న సేవాభావం కలిగిన వ్యక్తులకు ఈ అవార్డును అందజేస్తున్నామని ఆయన తెలిపారు.గోపరాజు శ్రీనివాసరావు స్వచ్ఛంద రక్తదానంతో పాటు సమాజంలో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అనేకమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంలో ఇలాంటి సేవకులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో "బ్లడ్ మ్యాన్" గా ప్రసిద్ధి చెందారు. రక్తదానంపై ఆయన చేసిన విశేష సామాజిక సేవకు గుర్తింపుగా ఆయనను ఈ పేరుతో పిలుస్తారు మరియు పలువురు అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. గోపరాజు శ్రీనివాసరావు 303 సార్లకు పైగా (174 సార్లు మొత్తం రక్తం మరియు 129 సార్లు ప్లేట్‌లెట్స్) రక్తదానం చేసి ఒక అరుదైన మైలురాయిని సాధించారు. ఆయన నిరంతర రక్తదానం, రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేస్తూ, ఇతరులు కూడా ఈ గొప్ప కార్యంలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు




# ముస్తాబైన గణపవరం గ్రామ విద్యుత్ ప్రభలు

విజేత గణపవరం
శివరాత్రికి ముస్తాబైన గణపవరం గ్రామం విద్యుత్ ప్రభలు.. 45 అడుగుల ఎత్తు, 10నుండి 20 రోజుల పాటు సుమారు 30 నుండి 40 మంది గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా సొంత పనులు కొంత మానుకొని పని చేస్తున్నారని, గ్రామ ప్రజలతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు బయటి ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ వారి సంపాదన లోనుండి కొంత చందాల రూపంలో పంపిస్తూ ప్రభలు నిర్మిస్తున్నట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు. మహాశివరాత్రి పండుగ కు ముందుగా గ్రామంలో విద్యుత్ వెలుగులతో ఒకరోజు ప్రభలు వెలిగించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ, అనంతరం ఎద్దులతో. ట్రాక్టర్ల తో కోటప్ప కొండకు తరలించి శివరాత్రి రోజున త్రి కోటేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మరునాటి ఉదయం తిరుగుప్రయాణంలో కూడా గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ప్రభలను ఆయా గ్రామాలకు చేరవేస్తారు. మూడో రోజు మరలా వారి గ్రామాల్లో విద్యుత్ ప్రభ వెలుగుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.. ప్రభలు గ్రామంలో నుండిబయలుదేరినది మొదలు తిరిగి గ్రామానికి చేరుకు గ్రామంలో ఉన్న మహిళలు, యువకులు, పెద్దలు కూడా భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

